క్లుప్తంగా

సీకేఎంలో మిమిక్రీ వర్క్‌షాప్

దేశాయిపేట: వరంగల్ దేశాయిపేట సీకేఎం కళాశాలలో నేరెళ్ల వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్, మిమిక్రీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మిమిక్రీ వర్క్‌షాప్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రామాచంద్రమౌళి మాట్లాడుతూ మిమిక్రీ పితామహుడు నేరెళ్ల వేణుమాధవ్ మహోన్నత వ్యక్తిత్వం, అనర్గళమైన భాష ఆయన ఉన్నతికి కారణం అయిందని వివరించారు. నేరెళ్ల వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్ అధ్యక్షుడు శోభా వేణుమాధవ్ మాట్లాడుతూ మిమిక్రీతో హాస్యం, ఆనందం కలుగుతుందన్నారు. నేరెళ్ల రాధాకృష్ణ, మిమిక్రీ కళాకారులు ఎర్ర రాజు, చంద్రముఖి, చంద్రశేఖర్, ఆర్‌సీఎం రాజు, జితేంద్ర, అంజన్‌కుమార్, మధు, హరిప్రసాద్, ఆజాద్, రవి, దామోదర్, రావుల రాజు, శ్రీనివాస్, కిరణ్, బాబర్, సుహాస్ పాల్గొన్నారు.

రైతులు స్వేచ్ఛగా అమ్ముకునే విధంగా చూడాలి

వరంగల్: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో కూరగాయలను రైతులు స్వేచ్ఛగా అమ్ముకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య కోరారు. ఈమేరకు మార్కెట్ ఆవరణలో శనివారం కరపత్రం విడుదల చేసి వారు మాట్లాడారు. రైతులు సంఘటితంగా ఉంటూ దోపిడీ వర్గాలపై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కమిటీ సభ్యులు ఊరటి హంసల్‌రెడ్డి, మోకిడే పీరయ్య, బరపాటి రవీందర్, జండా అంబయ్య, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, తిప్పారపు రాజు, సిర్ల రవీందర్ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ సందర్శన



అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌సీఐ అధికారులు

కాజీపేట: కాజీపేటలోని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) గోడౌన్లను విజేత ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోడౌన్లతో పాటు పరిపాలన కార్యాలయాలను చూపించి వాటి పనితీరుపై ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ సుమీత్ చక్రవర్తి అవగాహన కల్పించారు. దేశ వ్యాప్తంగా ఎఫ్‌సీఐలు ఆహార భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను డిపో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీకాంత కుమార్, మమత, జగ్గు నాయక్, శ్యాంప్రసాద్, రామచంద్రయ్య, వంశీకృష్ణ, దీప్లా నాయక్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై సదస్సు

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా సఖి ఇన్‌స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ మహిళలు, బాలికలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. న్యాయవాది శోభారాణి మాట్లాడుతూ మహిళా చట్టాలపై ప్రతీఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం 181 టోల్‌ఫ్రీ నంబర్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

రాణిస్తున్న మహిళలు

హన్మకొండ: ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని నిట్ ప్రొఫెసర్ డాక్టర్ హరినాథ్ అన్నారు. హనుమకొండ అంబేడ్కర్ భవన్‌లో గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ కల్చరల్ ఫెస్ట్ 'దృష్టి' కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ బీటెక్ చేసిన విద్యార్థులతో సమానంగా డిగ్రీ అభ్యసించిన వారికి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఇఫ్కో డైరెక్టర్ నితిష్, కళాశాల డైరెక్టర్ వేణు మాధవ్, ప్రిన్సిపాల్ మంజులాదేవి పాల్గొన్నారు.

మీడియా పేరుతో ఇబ్బంది పెడుతున్నారు

వరంగల్: గత కొంతకాలంగా వ్యాపారుల ముసుగులో విలేకరులమని చెప్పుకుంటూ మీడియా ప్రోద్బలంతో అధికారులు, వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ సొసైటీ పేరు చెప్పుకుంటూ ప్లాట్లు ఇప్పిస్తామని కొంత మంది వ్యక్తులు రూ.లక్షలు దండుకుంటున్నారని వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ కమీషన్ వర్తక సంఘం నాయకులు వాపోయారు. ఈమేరకు వారిపై చర్య తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ జేడీఎం మల్లేషంకు శనివారం ఫిర్యాదు చేశారు. సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్, బేతి రాజు, బూర్గుపెల్లి శ్రీనివాస్, బాబూరావు, జారతి రమేష్, గులాం అఫ్జల్, కర్రె వెంకటేశ్వర్లు, శేర్ల కుమారస్వామి, రవి, కాసర్ల రాజు పాల్గొన్నారు.

బొడ్రాయి ఏర్పాటుపై ఆందోళన

రామన్నపేట: 22వ డివిజన్ కొత్తవాడలో బొడ్రాయి ఏర్పాటుపై ప్రజలు శనివారం రాత్రి రహదారిపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. కొత్తవాడ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పక్కకు జరిపేలా బొడ్రాయి ఏర్పాటుకు కొంతమంది నాయకులు చేస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, బొడ్రాయి ప్రతిష్ఠాపన అనేది అందరు చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని, ఏకపక్షంగా ముందుకు సాగడం సరైంది కాదన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు

పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని పలువురు సూచించారు. ఈమేరకు నగర వ్యాప్తంగా మట్టి ప్రతిమలను శనివారం పంపిణీ చేశారు. పర్యావరణ హిత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. రసాయనాలతో కూడిన విగ్రహాలతో పర్యావరణం కలుషితం అవుతుందని చెప్పారు.

\- సాక్షి నెట్‌వర్క్



హన్మకొండ కల్చరల్: భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న బ్రాహ్మణ సేవాసమితి సభ్యులు



విద్యారణ్యపురి: కేడీసీలో మట్టి వినాయకులతో మహిళా అధ్యాపకులు



హన్మకొండ అర్బన్: మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి



హసన్‌పర్తి: మాట్లాడుతున్న ఎస్‌వీఎస్ విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ సువర్ణ



హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో అవగాహన కల్పిస్తున్న సైకిల్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నారు



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు



రామన్నపేట: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హసన్‌పర్తి: భూస్వామ్య దోపిడీ, రాచరిక, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతరంగు పూస్తూ చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు విమర్శించారు. సెప్టెంబర్ 10నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హసన్‌పర్తిలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వల్ల భూస్వాముల నుంచి పేదలకు భూమి పంపిణీ చేసినట్లు వివరించారు.

అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

రామన్నపేట: తెలంగాణ సాయుధ పోరాట అమరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ నాయకుడు వెంకటరాములు పిలుపునిచ్చారు. సాయుధ రైతాంగ వార్షికోత్సవాలను పురస్కరించుకుని పోచమ్మమైదాన్‌లోని అప్పన్న, కమలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సమస్యలపై పోరాడాలి

మడికొండ: తెలంగాణ రైతాంగ పోరాట అమరవీరులను స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పిలుపునిచ్చారు. రాంపూర్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత హనుమంతరావు స్తూపం వద్ద నివాళులర్పించారు.

నిమజ్జనం ముగిసేదాక నిరంతర నిఘా

కాజీపేట: గణపతి ఉత్సవాలు ముగిసేంత వరకు పట్టణంలో నిరంతరం శాంతిభద్రతలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచుతామని ఏసీపీ డేవిడ్‌రాజ్ తెలిపారు. వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని కాజీపేట పట్టణంలోని గణపతి ఉత్సవ మండళ్లను పోలీసు సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఆయన సాక్షితో మాట్లాడుతూ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సాయుధ పోలీసు బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూస్తామని చెప్పారు. గణపతి మండలి సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు.

ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

రామన్నపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలతో ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు చూడాలని ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు హెచ్చరించారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండపం వద్ద వలంటీర్లను నియమించుకుని వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లే విధంగా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో ట్రాఫిక్ సీఐ వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం



విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలతో చంద్రశేఖర్, శివసుబ్రమణ్యం, వాహినీదేవి తదితరులు

హన్మకొండ కల్చరల్: వాగ్దేవి విద్యార్థులు ఎంజీఎంలో క్లినికల్ ఫార్మసిస్టులుగా సేవలు అందించడం అభినందనీయం ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. హనుమకొండలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఫార్మ్ డీ స్నాతకోత్సవం శనివారం జరిగింది. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వాహినీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ చంద్రశేఖర్, విశిష్ట అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ శివసుబ్రమణ్యం, డాక్టర్ సనత్‌కుమార్, కేయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ గాదె సమ్మయ్య, తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు, బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కమల్‌నాథ్ యాదవ్, వాగ్దేవి కళాశాల ఫార్మ్ డీ ప్రిన్సిపల్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, హెడ్ డాక్టర్ బీఎస్ శరవణభవ, ఫార్మకాలజీ హెడ్ డాక్టర్ ఎగ్గడి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ మకరంద్, డాక్టర్ గిరిజ, రక్షిత, శృతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలి

రామన్నపేట: చిరుధాన్యాల వినియోగంతో లాభాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్‌వాడీలకు జిల్లా సంక్షేమాధికారి శారద సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా నగరంలోని 23వ డివిజన్ కొత్తవాడ పద్మశాలి భవనంలో సీడీపీఓ విశ్వజ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి శారద మట్లాడుతూ లింగ నిష్పత్తి తగ్గుతున్నందున ఆడపిల్లల జనాభాను ఎక్కువగా పోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. యుక్త బాలికలకు రక్తహీనత నివారణకు వైద్య సిబ్బంది ద్వారా క్యాంపులు నిర్వహించి, విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి, చిరుధాన్యాల వంటల ప్రదర్శన తిలకించి, ర్యాలీ నిర్వహించారు.



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి శారద

విలీన గ్రామాల అభివృద్ధికి రూ.100 కోట్లు



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: విలీన గ్రామాల అభివృద్ధికి రూ.వంద కోట్లు మంజూరైనట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో రూ.1.10కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. నల్లగట్టు గుట్ట నుంచి సుభాష్ విగ్రహం వరకు రూ.40లక్షలు, శివాలయం నుంచి అంబేడ్కర్ నగర్ వరకు రూ.70 లక్షల ఖర్చుతో రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే, 66వ డివిజన్‌లో రూ.16కోట్ల పనులు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఉపాధ్యక్షుడు రాజేందర్, ఆత్మ చైర్మన్ చంద్రమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, పిట్టల కుమారస్వామి, దీకొండ భిక్షపతి, ఐనవోలు దేవస్థాన మాజీ ధర్మకర్త గిన్నారపు రవీందర్, నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో



ధర్నా చేస్తున్న నాయకులు

కరీమాబాద్: భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్‌లో శనివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపుమేరకు నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చా వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, పుల్యాల రవీందర్‌రెడ్డి, వరంగల్ అర్బన్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నాయకులు గంట రవికుమార్, కుసుమ సతీష్, బన్న ప్రభాకర్, వన్నాల వెంకటరమణ, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, చీటూరి అశోక్, ఆడె వెంకటేష్, లక్ష్మణరావు, జలగం రంజిత్, మల్లాడి రాంరెడ్డి, శివ, తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వెంకన్నగా దర్శనమిచ్చిన ఆదిగణపతి

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదిమూల గణపతిని శనివారం వేంకటేశ్వరస్వామిగా అలంకరించారు. గణపతి దీక్షలు స్వీకరించిన స్వాములతో పాటు కార్యకర్తలు సహస్ర భక్ష్యాలతో దేవతామూర్తుల చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించారు.

చేతివృత్తిదారుల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

కాశిబుగ్గ: చేతి వృత్తిదారుల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. చేతివృత్తిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం 'పీఎం విశ్వకర్మ యోజన' పథకాన్ని ప్రారంభించగా, కాశిబుగ్గ జంక్షన్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో 18మంది కుల వృత్తుల పెద్దలతో కలిసి ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

సోనియా సభకు తరలిరావాలని ఇంటింటా ప్రచారం

వరంగల్ చౌరస్తా: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ బహిరంగ సభకు జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చి కృతజ్ఞత తెలపాలని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వరంగల్ 27వ డివిజన్‌లో ఇంటింటా మహిళలకు బొట్టు పెట్టి బహిరంగ సభకు రావాలని శనివారం కోరారు.

విద్యార్థుల సమస్యలు పట్టని ప్రభుత్వం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి విద్యార్థులే సరైన బుద్ధి చెప్పాలని ప్రజాసంఘాల జేఏసీ నాయకుడు డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్ సూచించారు. కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారం 11వ రోజుకు చేరుకున్నాయి.

60మంది విద్యార్థులకు ఉద్యోగాలు

హసన్‌పర్తి: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 60మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. యాక్సెంచర్ ఫార్చ్యూన్ గ్లోబ్ కంపెనీ మూడు దశల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

అనాథ బాలలకు పుస్తకాల పంపిణీ

మామునూరు: అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్‌లో భాగంగా కమాండెంట్ సింధుశర్మ ఆదేశాల మేరకు తిమ్మాపురం లక్ష్మీపురంలోని న్యూలైఫ్ సొసైటీ బాలబాలికల అనాథశ్రమాన్ని టీఎస్ఎస్పీ అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

వృద్ధ దంపతులకు బియ్యం అందజేత

ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ పెరకవాడకు చెందిన మినుముల చేరాల, వరలక్ష్మి వృద్ధ దంపతుల కుమారుడు మినుముల రాజు (38) గతేడాది మృతి చెందాడు. కాగా, ఆ పేద దంపతులకు సామాజిక కార్యకర్త రాజేష్ ఉపాధ్యాయతో కలిసి సిద్ధం నరేష్ 50కిలోల బియ్యం అందజేశారు.

శంభునిగుడి చైర్మన్‌గా సిరబోయిన వాసుదేవ్



ఖిలా వరంగల్: మధ్యకోట స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్‌గా తూర్పుకోట కొత్తగడ్డకు చెందిన సిరబోయిన వాసుదేవ్ నియామితులయ్యారు. ఈమేరకు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ టీఎస్ హైదరాబాద్ కమిషనర్ అనిల్‌కుమార్ జారీ చేసిన నియామక ఉత్తర్వులను వాసుదేవ్‌కు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం అందజేశారు.

కేయూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా మధు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా సుదగాని మధుగౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు ఇటీవల యూనివర్సిటీకి వచ్చినప్పుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తనకు నియామక పత్రం అందజేశారని మధు తెలిపారు.

నేడు మడికొండలో విశ్వకర్మ మహాయజ్ఞం

మడికొండ: మడికొండలో ఆదివారం విశ్వకర్మ మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు మడికొండ శ్రీజగత్ మహామునీశ్వర విశ్వకర్మ సంఘం సభ్యులు తెలిపారు. విశ్వకర్మలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కడార్ల పూర్ణచందర్ కోరారు.

నేడు టెన్త్ టాపర్లకు సన్మానం

విద్యారణ్యపురి: ఈనెల 17న హనుమకొండ డిస్ట్రిక్ట్ అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) సర్వసభ్య సమావేశాన్ని హనుమకొండలోని భారతీయ విద్యాభవన్ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు హడుప్సా అధ్యక్షుడు జనార్దన్, జనరల్ సెక్రటరీ వెంకటరమణ, అడ్వైజర్ బుచ్చిబాబు రావు, కోశాధికారి శంకర్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలి

హన్మకొండ: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రచార కార్యదర్శి కుమ్మరి రాజయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు డిమాండ్ చేశారు. బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద చేపట్టిన దీక్షలకు వారు సంఘీభావం తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

ఖిలా వరంగల్: గణేష్‌నగర్‌లో గౌడ పరపతి, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉటూకూరి అశోక్‌గౌడ్, పుల్లూరి సారంగపాణి, ఉత్తమ ఫోర్‌మెన్‌గా ఎంపికైన ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ మడూరి సోమయ్యను సన్మానించారు.

చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు..

హన్మకొండ: రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను వికాస్‌నగర్ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ సభ్యులు బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం కలిసి ఆయనను సన్మానించారు.

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీని తరిమికొట్టాలి

కాశిబుగ్గ: మాదిగలను మోసం చేస్తున్న బీజేపీని రాబోయే ఎన్నికల్లో తరిమికొట్టాలని బీఆర్‌ఎస్ నేత రాజనాల శ్రీహరి సూచించారు. కాశిబుగ్గ జంక్షన్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు శనివారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు.

వెంకట్రామ జంక్షన్‌లో అన్నదానం

కాశిబుగ్గ: వెంకట్రామ జంక్షన్ చిరు వ్యాపారుల సొసైటీ 10ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ వెంకట్రామ జంక్షన్‌లో శనివారం మహా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సీతయ్య మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా వెంకట్రామ జంక్షన్ చిరు వ్యాపారుల సొసైటీ కృషి చేస్తోందని వివరించారు.

అరెస్టుపై స్పందించకపోవడం బాధాకరం

నయీంనగర్: చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో ఏ రాజకీయ నాయకుడూ స్పందించకపోవడం బాధాకరమని టీటీడీపీ వరంగల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణారెడ్డి వాపోయారు. టీడీపీలో అనేక పదవులు అనుభవించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరి.. సీఎం కేసీఆర్‌కు భయపడి అరెస్టుపై స్పందించడం లేదన్నారు.

అనుమతి తప్పనిసరి

హసన్‌పర్తి: నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకుని గణేష్ మండపాలకు విద్యుత్ అనుమతి తప్పనిసరని ఏఈలు గంగమ్మ, ప్రదీప్‌కుమార్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. విద్యుత్ వినియోగించడానికి నిర్దేశించిన రుసుంను విద్యుత్ సంస్థకు చెల్లించి అనుమతి పొందాలని పేర్కొన్నారు.

స్వచ్ఛభారత్ ర్యాలీ

కాజీపేట రూరల్: ప్లాస్టిక్‌ను నిషేధించాలని, స్వచ్ఛభారత్, స్వచ్ఛ రైలు అంటూ నినాదాలు చేస్తూ కాజీపేట డీజిల్‌కాలనీలో రైల్వే అధికారులు, రైల్వే నాయకులు శనివారం స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డీజిల్ షెడ్ సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్, ఏడీఎంఈ, ఏసీఎంటీ, ఎల్ఎఫ్, ఈఎఫ్, రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, వేదప్రకాష్, భిక్షపతి, జానీ, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



హసన్‌పర్తి: చింతగట్టులోని స్కై జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థుల ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మేరీ మిట్టీ.. మేరా దేశ్‌కు విశేష స్పందన

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మేరీ మిట్టీ.. మేరా దేశ్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్‌బాబు తెలిపారు. పోచమ్మమైదాన్ నెహ్రూ యువ కేంద్రం, బీజేపీ 25వ డివిజన్ అధ్యక్షుడు గొండా లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.


రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని కాంట్రాక్టు లెక్చరర్లందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 13వ రోజుకు చేరుకున్నాయి.

ఆంజనేయుడికి పూజలు

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ రంగనాథస్వామి దేవాలయంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆపిల్ ప్లే స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు



కాజీపేట రూరల్: కాజీపేట బాపూజీనగర్‌లోని ఆపిల్ ప్లే స్కూల్‌లో శనివారం ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలు ప్రిన్సిపాల్ రమాదేవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ రాజు, రమ్య, అరుణ, శ్రావని పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధి తెలంగాణ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

కాజీపేట రూరల్: కాజీపేట ఫాతిమానగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం జరగనున్న గిరిజనాభివృద్ధి సదస్సు వాల్ పోస్టర్లను సంఘం నాయకులు ఆవిష్కరించారు.

గొర్రెల పంపిణీ ప్రారంభం

మామునూరు: వరంగల్ 17వ డివిజన్ గాడిపెల్లి, వసంతాపూర్‌లో గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు హాజరై గొర్రెలు పంపిణీ చేసి మాట్లాడారు.

నగదు, ల్యాప్‌టాప్ చోరీ

కాజీపేట: కాజీపేట డీమార్ట్ ఎదురుగా పార్కింగ్ చేసిన ఆటోలో నుంచి రూ.10వేల నగదు, ల్యాప్‌టాప్, విలువైన చీరలు ఉన్న బ్యాగును గుర్తుతెలియని యువతి శుక్రవారం సాయంత్రం అపహరించి పరారైంది.

రైలులో ప్రయాణికుడు మృతి

కాశిబుగ్గ: తిరుపతి నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో గుర్తు తెలియని ప్రయాణికుడు (45) అనారోగ్య సమస్యలతో శనివారం మృతి చెందినట్లు వరంగల్ జీఆర్పీ సీఐ నరేష్ తెలిపారు. వివరాలకు 94403 61941 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఓజోన్ పొరను కాపాడుకుందాం



కాజీపేట అర్బన్: జీవరాశికి రక్షణ కవచంగా నిలిచే ఓజోన్ పొరను కాపాడుకోవడం ప్రతీఒక్కరి సామాజిక బాధ్యత అని సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ అసోసియేట్ అనిల్ అన్నారు. హంటర్‌రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా విద్యార్థులకు ఓజోన్ పొరపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లోని కాలుష్యం, ఇళ్లలోని ఏసీలు, రిఫ్రిజిరేటర్ల అధిక వినియోగం ద్వారా ఓజోన్ పొర దెబ్బతినే అవకాశం ఉందని వాపోయారు. కార్యక్రమంలో సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్‌రెడ్డి, రాకేష్, వెంకటేశ్వరరావు, అశోక్‌కుమార్, రాజయ్య, అభినవ్, దీపిక, సబిత, రాము, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



విద్యారణ్యపురి: పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు పాటుపడాలని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి అన్నారు. కళాశాలలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'వాతావరణ మార్పులు – జీవరాశి – ఆరోగ్యంపై ప్రభావం అనే అంశంపై మాట్లాడారు. భావితరాలకు సహజ వనరుల పరిరక్షణ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవయ్య, అధ్యాపకులు సత్యనారాయణ, అశోక్, సునీత, రావుల మొగిలి, జగదీష్‌బాబు, కవిత పాల్గొన్నారు.

చాంబర్ ఉత్సవాలకు ఆహ్వానం

వరంగల్: చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొనాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. ఈమేరకు వారి క్యాంపు కార్యాలయాల్లో శనివారం కలిసి సన్మానించి ఆహ్వానించినట్లు అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. చాంబర్ ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ 30వ తేదీ ప్రారంభం అవుతాయని, అక్టోబర్ 1న ముగింపు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం..

కాళోజీ సెంటర్ : జిల్లాలోని దివ్యాంగులైన విద్యార్థులంతా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం అక్టోబర్ 31వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి మాచర్ల శార ద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు http://telanganaepass.cgg. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసిన ప్రతిని పాఠశాల గుర్తింపు పత్రం జత చేసి, హార్డ్ కాపీలను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో అక్టోబర్ 31లోగా అందజేయాలని సూచించారు.

19నుంచి క్రీడలు నిర్వహించాలి

కాళోజీ సెంటర్: విద్యా క్యాలెండర్ ప్రకారం జరగాల్సిన పాఠశాల క్రీడలు ఈనెల 19 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించాలని డీఈఓ వాసంతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాధ్యులను ఆదేశించారు. శనివారం డీఈఓ కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో 13 మండలాలను 6 జోన్లుగా విభజించి 29, 30 తేదీల వరకు క్రీడలు పూర్తి చేయాలన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ 14, 17 సంవత్సరాల బాల బాలికలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించాలని తెలిపారు.

మహిళా దొంగల ముఠా అరెస్ట్

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలో దొంగతనానికి పాల్పడడానికి వచ్చిన మహిళా దొంగల ముఠాను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచినట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. జమ్మికుంటకు చెందిన పాగడ సమ్మక్క, ఇల్లంతకుంటకు చెందిన లోకిని నిర్మల, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగాపురానికి చెందిన అంగిడి రాధ ఓ ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తూ పట్టుబడ్డారు.